సోలార్ ప్యానెల్స్‌కు చెల్లు!

- జపాన్‌లో 'పెరోవ్‌స్కైట్' ప్యానల్స్ అందుబాటులోకి..
- ఏకబిగిన 30 ఏండ్లపాటు లైటింగ్.. ధర కూడా తక్కువ

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ): పర్యావరణానికి హాని చేయకుండా కరెంటును ఉత్పత్తి చేసేవిగా పేరొందిన సోలార్ ప్యానెల్స్ భవిష్యత్తులో ఇకపై కనిపించకపోవచ్చు. జపాన్‌లో ఇప్పటికే వీటి వాడకాన్ని తగ్గించేశారు. సంప్రదాయ సోలార్ ప్యానెల్స్ స్థానంలో పెరోవ్‌స్కైట్ అనే కొత్త ప్యానెల్స్‌ను తీసుకొచ్చారు. తక్కువ ధరలో ఎక్కువ కరెంటు ఉత్పాదకతే లక్ష్యంగా వీటిని తీసుకొచ్చినట్టు పరిశోధకులు చెప్తున్నారు.

ఏమిటీ 'పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్'?

సోలార్ ప్యానెల్స్ సాధారణంగా సిలికాన్ మెటీరియల్‌తో తయారు చేస్తారు. అయితే పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్‌ను కాల్షియమ్ టైటానేట్ అనే మెటీరియల్‌తో తయారు చేస్తారు. ఇదీ సెమీకండక్టర్. వెలుతురిని గ్రహించి దాని తీవ్రతను రెట్టింపు చేయడమే కాదు ప్రత్యేక కెపాసిటర్లలో ఎక్కువకాలం స్టోర్ చేసుకొనే సదుపాయమూ దీంట్లో ఉన్నది. 30 ఏండ్లపాటు ఏకబిగిన కరెంటును ఉత్పత్తి చేసే ఈ పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్ ధర.. సంప్రదాయ సోలార్ ప్యానెల్స్ కంటే ఎంతో తక్కువ.

'సోలార్ ప్యానెల్స్' కంటే ఎలా మెరుగు??

రెండు గదుల ఇంట్లో ఉండే ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, నాలుగు ఫ్యాన్లు, ఐదు బల్బులకు విద్యుత్తును సరఫరా చేయాలంటే 2కిలో వాట్ సోలార్ ప్యానెల్ అవసరం. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని కలుపుకొన్నప్పటికీ దీని కొనుగోలుకు రూ. 60 వేలు ఖర్చు చేయాలి. సూర్యకాంతి ఉన్నప్పుడే ఇవి పని చేస్తాయి. స్టోరేజీ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. వీటిని అమర్చడానికి ప్రత్యేకంగా ఇంటి పైకప్పు అవసరం. రాళ్లవాన, పిడుగులు పడినప్పుడు నాశనమయ్యే ప్రమాదం ఉన్నది. అయితే, పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్‌లో ఈ సమస్యలు లేవు. వీటి ధర చాలా తక్కువ. ఎనర్జీ స్టోరేజీ ప్రాబ్లమ్స్ లేవు. ఇంటి పైకప్పు మీదనే అమర్చాల్సిన అవసరం లేదు. వెలుతురు పడే ఎక్కడైనా బిగించవచ్చు. కాల్షియమ్ టైటానేట్‌తో తయారైన ప్రత్యేక ఫిల్మ్ ఎంతో ధృడమైనది. రాళ్ల వానవంటివి ఈ ప్యానెల్స్‌ను నాశనం చేయలేవని పరిశోధకుల అభిప్రాయం. రష్యాలోని కొన్ని నగరాల్లోనూ ఈ తరహా ప్యానెల్స్ వినియోగం పెరిగినట్టు నిపుణులు చెప్తున్నారు.



అట్టారి సరిహద్దువద్ద రైతుల ట్రాక్టర్ ర్యాలీ

అన్నదాతల ట్రాక్టర్ మార్చ్

పంజాబ్, హర్యానాలో కదం తొక్కిన రైతులు

అమృత్‌సర్, హోషియాపూర్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో రైతులు ట్రాక్టర్ మార్చ్ నిర్వహించారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతోపాటు తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కేంద్రాన్ని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా(రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా తదితర రైతు సంఘాలు ఈ మార్చ్‌ను నిర్వహించాయి. అమృత్‌సర్‌లో జాతీయ జెండాలను అలంకరించిన 600 ట్రాక్టర్లతో రైతులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రైతు నాయకుడు సర్వణ్ సింగ్ పంధేర్ నేతృత్వంలో 30 కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ సాగింది. తమ డిమాండ్లు నెరవేరే వరకు శంభు, ఖన్నూరి వద్ద తమ నిరసనలను కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు. ఢిల్లీ చలో మార్చ్ జరిగి 200 రోజులు పూర్తయ్యే సందర్భంగా ఈ నెల 31న శంభు, ఖన్నూరి సరిహద్దుల్లో మహా పంచాయత్‌లు నిర్వహిస్తామని తెలిపారు.

నేడే ఎస్ఎస్ఎల్వీ డీ3 ప్రయోగం

శ్రీహరికోట, ఆగస్టు 15: చిన్న చిన్న శాటిలైట్లను అభివృద్ధి చేయటం, అందుకు అనుకూలమైన పేలోడ్ పరికరాలను రూపొందించే లక్ష్యంలో భాగంగా ఇస్రో చేపట్టిన 'ఎస్ఎస్ఎల్వీ-డీ3' మిషన్ రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధమైంది. శుక్రవారం శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఉదయం 9.19 గంటలకు ప్రయోగిస్తున్న రాకెట్ కౌంట్‌డౌన్ మొదలైంది. 'ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్' ఈవోఎస్-08ను తక్కువ ఎత్తులోని భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఈ మిషన్ లక్ష్యం. దాదాపు 6 నెలల తర్వాత ఇస్రో చేపడుతున్న రాకెట్ ప్రయోగమిది. కేవలం రెండు రోజుల ప్రణాళికతో చిన్న చిన్న శాటిలైట్స్‌ను తక్కువ ఖర్చుతో భూ కక్ష్యలోకి చేర్చేందుకు ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్‌తో సాధ్యమవుతుందని ఇస్రో మాజీ సైంటిస్టు ఒకరు చెప్పారు.

12 రోజులు డిజిటల్ అరెస్ట్

ఐఐటీ ప్రొఫెసర్‌కు 12 లక్షలు టోకరా

జైపూర్: మనీ లాండరింగ్ కేసు పేరుతో ఐఐటీ జోధ్‌పూర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను(35) మోసగించిన సైబర్ నేరగాళ్లు ఆమెను 12 రోజుల పాటు డిజిటల్ అరెస్ట్ చేసి సుమారు రూ.12 లక్షలను దోచుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. బాధితురాలి పేరుతో ముంబైకు డ్రగ్స్‌తో కూడిన పార్సిల్ వచ్చిందని.. అందులో చాలా పాస్‌పోర్ట్‌లు, క్రెడిట్ కార్డులు ఉన్నాయని బెదిరించిన నేరగాళ్లు ఆమెను తమ పర్యవేక్షణలో ఉండాలని.. లేదంటే అరెస్ట్ చేయక తప్పదని బెదిరించి ఈ మోసానికి పాల్పడ్డారు. బాధితురాలికి ఈ నెల 1న వేర్వేరు ఫోన్ నెంబర్ల నుంచి ఈ బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో భయపడిన బాధితురాలు వారు చెప్పినట్టు చేస్తూ వచ్చారు. నేరగాళ్లు ఆమె ఫోన్‌లో కెమెరాను ఆన్‌లో ఉంచి ఆమెను నిరంతరం పర్యవేక్షించారు. ఫోన్ స్క్రీన్ షేర్ చేయించుకొని ఆమె ఫోన్‌ను నియంత్రణలోకి తీసుకొన్నారు. స్కైప్ యాప్ ద్వారా ఆమె ల్యాప్‌ట్యాప్‌నూ నియంత్రించారు. దీంతో ఆమె ఎవరినీ సంప్రదించలేకపోయారు. పది రోజుల తర్వాత ఆమె బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకొన్న నేరగాళ్లు మంగళవారం సుమారు రూ.12 లక్షలను చెక్ ద్వారా ఆర్టీజీఎస్ విధానంలో బదిలీ చేయించుకున్నారు. ఆ తర్వాత బాధితురాలి ఫోన్, ల్యాప్‌ట్యాప్‌పై తమ యాక్సెస్ తొలిగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

వారానికో రోజు ఆఫీసుకొస్తే..

ఇలాగే వెనుకబడతాం

ఏఐ రేసుపై గూగుల్ ఇకనైనా దృష్టిసారించాలి: మాజీ సీఈవో ఎరిక్

న్యూఢిల్లీ, ఆగస్టు 15: అంతర్జాతీయ ఐటీ దిగ్గజం గూగుల్‌లో 'వర్క్ ఫ్రం హోం' విధానాన్ని కొనసాగించడంపై ఆ సంస్థ మాజీ సీఈవో ఎరిక్ స్మిత్ విమర్శలు గుప్పించారు. ఓపెన్ ఏఐ లాంటి స్టార్టప్‌లతో పోలిస్తే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రేసులో గూగుల్ చాలా వెనుకబడిపోయిందని, 'వర్క్ ఫ్రం హోం' విధానం, ఉద్యోగులు వారానికి ఒక రోజు మాత్రమే ఆఫీసుకు రావడమే ఇందుకు ముఖ్య కారణమని పేర్కొన్నారు. ఇటీవల స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితాన్ని సమతూకంగా ఉంచాలని గూగుల్ నిర్ణయించిందని, ఉద్యోగులు గెలవడం కంటే త్వరగా ఇంటికి వెళ్లడం, ఇంటి నుంచి పనిచేయడం చాలా ముఖ్యమైపోయిందని అన్నారు. ఈ మార్పు గూగుల్‌కు ప్రతికూలంగా మారిందని, మిగతా టెక్ కంపెనీల్లో ఉద్యోగులు గంటల తరబడి గొడ్డుచాకిరీ చేస్తూ కొత్త ఆవిష్కరణలతో గూగుల్‌కు పోటీ ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. ఏఐ రేసులో వెనుకబడటంపై గూగుల్ ఇప్పటికైనా దృష్టి సారించాల్సిన అవసరమున్నదని స్పష్టం చేశారు.

సామాజిక మాధ్యమాలపై దావా

ప్రజలను వ్యసనపరులుగా మారుస్తున్నాయని ఆరోపణ

టొరంటో: ప్రస్తుతం సమాజంలో చాలా మంది సామాజిక మాధ్యమాలకు బానిసలుగా మారిపోతున్నారు.కెనడాలోని మాంట్రియల్‌కు చెందిన ఒక యువకుడు వీటిపై చర్య కోరుతూ న్యాయస్థానంలో దావా వేశాడు. టిక్ టాక్, యూట్యూబ్, రెడ్డిట్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లపై తీవ్ర ఆరోపణలు చేశాడు. వ్యసనపరులుగా మార్చడమే కాక, వాటి కారణంగా పౌరుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నదని ఆరోపించాడు. 2015 నుంచి తాను సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్నానని, వీటి వల్ల ఉత్పాదకత, శరీరంలో పలు సమస్యలు ఏర్పడ్డాయని ఆరోపించాడు.

3 లక్షలమంది డాటా గల్లంతు

గూగుల్ క్రోమ్, మైక్రోసాఫ్ట్ యూజర్లకు హ్యాకర్ల దెబ్బ

న్యూఢిల్లీ: ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ క్రోమ్, మైక్రోసాఫ్ట్ ఎడ్జ్ యూజర్లను హ్యాకర్లు టార్గెట్ చేసుకున్నారని, ఫేక్ బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్లతో యూజర్ల కంప్యూటర్లలో మాల్‌వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పరిశోధకులు తాజాగా హెచ్చరించారు. ప్రమాదకర ఎక్స్‌టెన్షన్లను డౌన్‌లోడ్ చేసుకోవటం ద్వారా దాదాపు 3లక్షలకు పైగా గూగుల్ క్రోమ్, మైక్రోసాఫ్ట్ యూజర్ల కంప్యూటర్లు ప్రభావితమయ్యాయని సైబర్ సెక్యూరిటీ కంపెనీ 'రీజన్‌ల్యాబ్స్' తాజా నివేదిక పేర్కొన్నది. దీంతో యూజర్ల వ్యక్తిగత డాటా, ఆర్థిక సమాచారం, పాస్‌వర్డ్‌లు హ్యాకర్ల చేతికి చిక్కాయని నివేదిక తెలిపింది. ప్రమాదకర ఎక్స్‌టెన్షన్లతో హ్యాకర్లు మరిన్ని దాడులు జరపవచ్చునని హెచ్చరించింది.

రైతు సంక్షేమమే మా లక్ష్యం

- అభయ హస్తం గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేస్తాం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద

మహిళా సంఘాల రుణాల చెక్కు అందజేస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద

పెద్దపల్లి, ఆగస్టు 15(నమస్తే తెలంగాణ)/పెద్దపల్లి: రైతుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద స్పష్టం చేశారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నదని, డ్రగ్స్ అంశాన్ని తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదన్నారు. డ్రగ్స్‌పై ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతు అందించాలని, డ్రగ్స్ భూతాన్ని తెలంగాణ నుంచి శాశ్వతంగా తరిమేద్దామని పిలుపునిచ్చారు.గురువారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించి ప్రసంగించారు. ఆమె మాటల్లోనే.. 'ఏ పనైనా ఆగవచ్చు. కానీ, వ్యవసాయం ఆగకూడదని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మాటలను మా ప్రభుత్వం విశ్వసించి రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఏకకాలంలో ₹2 లక్షల రుణమాఫీ చేస్తున్నది. జిల్లాలో ఇప్పటి వరకు ₹లక్షా 50 వేల వరకు రుణాలు ఉన్న 43 వేల 125 మంది రైతులకు ₹273 కోట్ల 82 లక్షలు మాఫీ పూర్తి చేశాం. వరదలు, కరువు వంటి ప్రకృతి విపత్తుల కారణంగా రైతులు నష్టపోకుండా పంట బీమా పథకం ద్వారా ఆదుకుంటున్నాం. రైతుల తరపున చెల్లించాల్సిన ప్రీమియం పూర్తిస్థాయిలో ప్రభుత్వమే చెల్లించి ప్రతి పంటకు బీమా సౌకర్యం కల్పిస్తుంది. యాసంగి పంట కొనుగోలుకు 311 కొనుగొలు కేంద్రాలు ఏర్పాటు చేసి 54,288 మంది రైతుల వద్ద నుంచి ₹733 కోట్ల విలువైన 3,35,616 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశాం. వానకాలం నుంచి సన్న రకం ధాన్యానికి ₹500ల బోనస్ చెల్లిస్తాం. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నేరుగా అందిస్తున్నాం. 1976 ఎకరాల్లో కొత్తగా ఆయిల్ పామ్ పంట విస్తరణ దిశగా కృషి చేస్తున్నాం. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందున్నది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నాం. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు కోటి 31 లక్షలకు పైగా జీరో టికెట్లను జారీ చేశాం. వీటి ద్వారా మహిళలకు ₹60 కోట్ల 32 లక్షలు ఆదా అయ్యాయి. 1,59,743 గ్యాస్ సిలిండర్లను సబ్సిడీపై సరఫరా చేశాం. సంబంధిత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ₹4.77 కోట్ల సబ్సిడీ జమ చేశాం. గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా పథకం ద్వారా జిల్లాలో 5,36,304 జీరో బిల్లులు జారీ చేసి, విద్యుత్ పంపిణీ సంస్థలకు ₹21.69 కోట్లు చెల్లించాం. అర్హులందరికీ గ్యారెంటీ పథకాలు చేరేలా ఎంపీడీవో కార్యాలయం, సమీకృత జిల్లా కలెక్టరేట్‌లలో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేశాం. పట్టణ ప్రాంతాల్లో అమృత్-2 కింద ₹314.92 కోట్లతో వాటర్ సంపుల నిర్మాణం, పైప్ లైన్, బల్క్‌ఫ్లో మీటర్, వాటర్ ట్యాంకులు, సివర్ ట్రంక్ మెయిన్ నిర్మాణం వంటి పనులు, టీయూఎఫ్ ఐడీసీ నిధుల కింద ₹174 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు,సెంట్రల్ లైటింగ్, మున్సిపల్ భవన నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులు చేపట్టాం' అని చెప్పారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పెద్దపల్లి మహాత్మ జ్యోతిబా పూలే విద్యార్థులు 'దేశ్ దేశ్ కీ రంగీలా, గాయత్రీ స్కూల్ విద్యార్థులు మేరా భారత్ కో సలాం, జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థులు ఇదే మన భారతం, కాకతీయ అరబిందో స్కూల్ విద్యార్థులు ఇండియా వాలే, శ్రీరాంపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థులు జగతి సిగల్‌లో జాబిలమ్మ అనే గేయాలపై ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం ముఖ్య అతిథి నేరెల్ల శారద, కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే విజయ రమణా రావు, జిల్లా జడ్జి హేమంత్‌కుమార్, అదనపు కలెక్టర్లు శ్యాం ప్రసాద్‌లాల్, అరుణశ్రీ జిల్లాలో ఉత్తమ ప్రతిభ చూపిన 140 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘం పరిధిలోని 433 సంఘాలకు రూ.45 కోట్ల 14 లక్షల 80 వేల విలువైన బ్యాంకు లింకేజీ రుణం చెక్కు అందించారు. 48 మెప్మా సంఘాలకు రూ.5 కోట్ల 23 లక్షల 50 వేలు విలువైన రుణాలను పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కింద 58 కుటీర పరిశ్రమల ఏర్పాటుకు రూ.92 లక్షల 50 వేల రుణాన్ని అందజేశారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతిరావు, ఆర్‌డీవో బీ గంగయ్య, ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఏఈఈకి ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ప్రశంస

ఖాసీంకు ప్రశంస పత్రం అందిస్తున్న సీఎండి వరుణ్ రెడ్డి

ధర్మారం,ఆగస్టు15: ధర్మారం టాన్స్‌కో ఏఈఈ ఎండి ఖాసీంను వరంగల్ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి అభినందించారు. విద్యుత్తు పంపిణీలో ధర్మారం విద్యుత్తు సబ్ స్టేషన్‌కు రాష్ట్ర స్తాయిలో 5వ ర్యాంక్ రావడంతో గురువారం వరంగల్‌లోని ఎన్‌పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఖాసీంను సీఎండి అభినందించి ప్రశంస పత్రం అందజేశారు.

ఢిల్లీ స్వాతంత్ర్య దినోత్సవంలో కొలనూర్ విద్యార్థిని

ఢిల్లీలో ఎర్రకోట వేడుకల్లో కొలనూర్ విద్యార్థిని అభిజ్ఞ

ఓదెల, ఆగస్టు 15: ఢిల్లీలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో కొలనూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని పర్శ అభిజ్ఞ పాల్గొంది. ఓదెల మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని అభిజ్ఞ, ఉపాధ్యాయురాలు సుజాతకు ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య వేడకల్లో పాల్గొనడానికి ఆహ్వానం వచ్చింది. దీంతో ఢిల్లీ వెళ్లిన వారు అక్కడ జరిగిన పరేడ్‌లో పాల్గొన్నారు.

గల్ఫ్ ఏజెంట్ మోసానికి దుబాయ్‌లో యువకుడి బలి

- ఉద్యోగం ఉందని చెప్పి టూరిస్టు వీసాపై పంపి మోసం
- ఓ కంపెనీలో పని..
- జీతం అడిగినందుకు యాజమాన్యం చిత్రహింసలతో మృతి

ఆవుల ఓదెలు(ఫైల్)

ధర్మారం, ఆగస్టు15: గల్ఫ్ ఏజెంట్ మోసానికి దుబాయ్‌లోని ఓ కంపెనీలో చిక్కుకొని, చేసిన పనికి జీతం అడిగినందుకు యాజమాన్యం పెట్టిన చిత్రహింసలతో పెద్దపల్లి జిల్లాకు చెందిన యువకుడు మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మారం మండలం సాయంపేటకు చెందిన ఆవుల లక్ష్మి, కనకయ్య దంపతులకు కొడుకు ఓదెలు, కూతురు రమ్య సంతానం. నిరుపేద కుటుంబం. కనుకయ్య కొన్నేండ్ల క్రితమే మృతిచెందగా, తల్లి లక్ష్మి అన్నీ తానై పిల్లలను పెంచి పెద్దచేసింది. కొన్ని రోజుల క్రితమే రమ్యకు వివాహం జరిపించింది. అయితే చెల్లెలు పెండ్లికి రూ.3 లక్షల అప్పు కాగా, దానిని తీర్చేందుకు అన్న ఓదెలు (40) దుబాయ్ వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. జగిత్యాలలోని గల్ఫ్ ఏజెంట్‌ను సంప్రదించడంతో సేల్స్ రిప్రజెంటేటివ్ ఉద్యోగం ఉందని చెప్పి కేవలం మూడు నెలల కాలపరిమితితో కూడిన టూరిస్టు వీసాను అంటగట్టాడు. దానిని అంతగా పరిశీలించని ఓదెలు మరో రూ.లక్షా పదివేలు అప్పు చేసి ఏజెంట్‌కు చెల్లించి గత జనవరి 15న దుబాయ్ వెళ్లాడు. అక్కడ మాడినెంట్ జల్ఫర్ టెక్నికల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిలో చేరాడు. అయితే నెలలు గడుస్తున్నా జీతం ఇవ్వకపోవడంతో కంపెనీ అధికారులను సంప్రదించాడు. 'నీ వీసా గడువు (14-03-2024) ఏనాడో ముగిసిపోయిందని, ఇక్కడ అనధికారికంగా ఉంటున్నావ్.. నీకెందుకు జీతం ఇవ్వాలి' అని బెదిరించడంతోపాటు చిత్రహింసలు పెట్టారు. ఇదే విషయాన్ని గత నెల 27న తల్లి, భార్యకు ఫోన్ చేసి బాధ పడ్డాడు. కంపెనీ చిత్ర హింసలు భరించలేకపోతున్నానని, ఇంటికి వచ్చేందుకు డబ్బులు పంపాలని చెప్పాడు. ఆ తర్వాత రోజు ఓదెలుకు కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ అని వచ్చింది. ఈ క్రమంలో దుబాయ్‌లో ఓదెలుతో కలిసి పని చేస్తున్న జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన స్నేహితులకు కుటుంబ సభ్యులు ఫోన్ చేసి వివరాలు అడిగితే ' నీ భర్తను కంపెనీ వారు తీవ్రంగా కొట్టి దవాఖానకు తీసుకెళ్లారని, ఇంకా మరేం సమాచారం తెలియదని చెప్పడంతో కంగారు పడ్డారు. ఈ క్రమంలో తన భర్త ఆచూకీ తెలియజేయాలని, స్వగ్రామం రప్పించేందుకు చొరవ చూపాలని ఓదెలు భార్య వర్షిణి ఈ నెల 7న హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వ ఎన్ఆర్ఐ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఆ తర్వాత దుబాయ్‌లో ఉన్న జూలపల్లి మండలం అబ్బాపూర్‌కు చెందిన కచ్చు కొమురయ్యకు ఫోన్ చేసి, తన భర్త ఆచూకీ చెప్పాలని భార్య వేడుకోగా, అతను వివరాలు ఆరా తీశాడు. కంపెనీ యజమానులు తీవ్రంగా కొట్టడంతో ఓదెలు మృతిచెందాడని, మృత దేహాన్ని అక్కడి దవాఖానలోని మార్చురీలో భద్రపరిచినట్లు ఆయన చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఓదెలు మరణవార్తతో తల్లి, భార్యతో పాటు కూతురు ఆరాధ్య కన్నీరుమున్నీరవుతున్నారు. మంత్రి శ్రీధర్‌బాబు, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ చూపి ఓదెలు మృత దేహాన్ని ఇంటికి తీసుకువచ్చేలా కృషి చేయాలని వేడుకుంటున్నారు.

సత్యగిలి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 2.45,9.45 మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45

PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ | PVR సెంట్రల్‌మాల్- పంజాగుట్ట 4.40PM | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 1.20PM | PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 10.30PM | PVR గచ్చిబౌలి - పంజాగుట్ట 1.20PM | PVR పివిఆర్- ఎర్రమంజిల్ 1.00PM | PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.00PM | PVR ప్రిస్టిన్ ప్లైమ్ - గచ్చిబౌలి 4.30PM | PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.20PM | PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 1.20PM

PVR PRISM మాల్-గచ్చిబౌలి 4.00PM | PVR ఎస్2 సినిమాస్ ఎ/సి - మల్లాపూర్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 14.15PM | INOX GSM - మదీనాగూడ 1.40PM | INOX ఎం.ఎస్.మాల్- కాచిగూడ 1.40PM | INOX సత్యనెక్స్ట్ మాల్ - కూడిగూడ 1.35PM | INOX అశోక - వై.జంక్షన్ 4.15PM | INOX Prism - గచ్చిబౌలి 4.00PM | AMR ఎఎంఆర్- మౌలాలి 2.15PM | MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 1.30PM

MOVIETIME ప్లైమాల్-సనత్‌నగర్ 7.30PM | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.15PM | Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి 4.50PM | Cinépolis CCPL- మల్కాజ్‌గిరి 4.40PM | Cinépolis DLS - ఉప్పల్ 1.55,11.00PM | Cinépolis మంత్రామాల్- అత్తాపూర్ 1.45PM | Cinépolis సుధ ఎ/సి - శాలిబండ | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.20PM | మీరజ్ - ఐడిపిఎల్ 4.30PM | మీరజ్ - చందానగర్ 4.20PM

రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి | లక్ష్మీసరసింహా - మియాపూర్ | ASIAN సీవీ స్క్వేర్ - ఉప్పల్ 1.20PM | సికింద్రాబాద్ 10.45,4.50PM | ఎఎఎ - అమీర్‌పేట్ 1.20PM | ఆపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.50,4.40PM | AMB ఎఎంబి -గచ్చిబౌలి 4.20PM | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి | ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ | సినీమార్క్- ఆర్.సి.పురం 1.20PM

శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | ఉషియస్‌రాథిక ఎ/సి - కాప్రా | లక్ష్మీకళ - మూసాపేట్ 11.10AM | ఎన్.టి.ఆర్.గార్డన్స్ 2.30,5.40PM | జెపి - చందానగర్ 4.35PM | విజయలక్ష్మీ ఎ/సి - ఎల్‌బినగర్ | ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30PM | షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్ | GPR జిపిఆర్-కూకట్‌పల్లి 10.00,4.15PM

కెపియస్ 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం, జిహెచ్ఆర్ 70 ఎంఎం ఎ/సి - కోదాడ MYTHRI MOVIE DISTRIBUTORS LLP

DON'T REVEAL THE END!
KHEL KHEL MEIN
PRASADS Necklace Road.
AMB Gachibowli.
Ameerpet.
PVR Inorbit Mall - Cyberabad | Sujana Forum Mall - Kukatpally | Icon Hitech - Madhapur | Next Galleria Mall - Panjagutta | Central Mall- Punjagutta | Irum Manzil Mall | Mozzarem Dagh | Prasad Prime - Gachibowli | Arium Mall Gachibowli.
INOX GVK One - Banjara Hills | M